# గుప్పెట్లో జ్ఞాపకం

## కె.తాయారమ్మ




**నలభై ఏళ్ళ తరువాత మళ్ళీ ఆ పెద్ద సిటీకి వచ్చింది శమంత. కళ్ళు మిరుమిట్లు గొలిపేలా వుంది ఆ నగర సౌందర్యం. ఎన్నో మార్పులూ, చేర్పులూ జరిగినా తనకు తనే సాటి అన్నట్లు నిలిచివుంది ఆ పెద్ద పట్టణం.**

అది కోల్‌కతా నగరం!

ట్రైన్ ఆగీ ఆగగానే ఒక చేతిలో లెదర్ సూట్‌కేసు, ఇంకో చేతిలో పెద్ద పేము బుట్టతో దిగింది స్టేషన్లో.

"ఇలా తేమ్మా నే పట్టుకుంటాను!" అన్న మాటలు విని తల ఎత్తి చూసింది శమంత.

ఎదురుగా కొడుకు వర్ధన్ నిలబడివున్నాడు.

శమంత కళ్ళలోకి ఆనందం పొంగు కొచ్చింది.

రెండేళ్ళ తరువాత మళ్ళీ చూస్తోంది కొడుకుని. ఈ మధ్య కాలంలో ఫోన్లు, ఉత్తరాలు. కొడుకుని ఎన్నిసార్లు రమ్మన్నా "అమ్మా! నాకు సెలవులేదు ఒకసారి నువ్వే రాకూడదూ!" అంటూ ఫోన్ చేశాడు.

తను ఇల్లు కదిలితే ఆయనగారికి జరగదు. రోజల్లా పొలం పనులతో సతమతమవుతూ వుంటాడు. "పోనీ మీరూ రారాదూ!" అబ్బాయీ, కోడలు, మనవరాలితో కలిసినట్టూ వుంటుంది. వాతావరణమూ మారినట్టు వుంటుంది!" అంది తను.

"పిచ్చి శమంతా, ఈ మట్టిలో బంగారం ఉందే!" దీన్ని విడిచి నేనొక్క క్షణం కూడా వుండలేను! "నువ్వెళ్ళిరా! రెలెక్కిస్తాను! అబ్బాయి వచ్చి దింపుకుంటాడు!" అంటూ తనని బయలుదేరదీశాడు.

తను ఒంటరిగా బయలుదేరింది.

"ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు? నాన్న బాగున్నారా? ఆయన కూడా రాలేక పోయారా?" అంటున్న కొడుకు మాటలతో వాస్తవంలో కొచ్చింది.

ఇద్దరూ ఇవతలకొచ్చారు. ఓ టాక్సీ పిలిచి అందులో తల్లిని ఎక్కించి తనూ వచ్చి ఆమె పక్కన కూచున్నాడు వర్ధన్.

"బాబూ కోడలు ఎలా వుంది? మున్నీ బాగా చదువుకుంటోందా?" ప్రశ్నల మీద ప్రశ్నలు కురిపిస్తోంది శమంత.

అన్నింటికి "ఊ,ఆ!" అంటూ ఓర్పుగా సమాధానాలు చెప్తున్నాడు వర్ధన్.

ఇంట్లోకి అడుగు పెట్టాండగానే "నాన్నమ్మా!" అంటూ కాళ్ళను చుట్టేసింది మనుమరాలు మున్నీ.

ఆ పిల్లని ఎత్తుకుని ముద్దుల వర్షం కురిపించింది శమంత.

"బావున్నారా అత్తయ్యా!" అంటూ కాళ్ళకి నీళ్ళిచ్చింది కోడలు దీప.

ఇంకా సంప్రదాయాలు పాటిస్తోంది కోడలు. పెద్ద చదువులు చదివింది. ఈ కోల్‌కతాలో ఓ పెద్ద కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. వినయ విధేయతలు ఉట్టిపడుతూ వుంటాయి దీపలో. 'ఈ కాలం పిల్లకాదు దీప!" అనుకుంటూ వుంటుంది శమంత అనేకసార్లు.

"రండత్తయ్యా!" అంటూ సోఫా చూపించి వేడి వేడి టీ తెచ్చి అందించింది.

అది తాగి మనవరాల్ని పిలిచి ఒళ్లో కూచోపెట్టుకుని కబుర్లు చెప్పసాగింది.

"మున్నీ నీకు ఏంతెచ్చానో చూడు! లక్కపిడతల సెట్టు, అది సంసారం పెట్టె. సంసారానికి తగిన గిన్నెలు, పొయ్యి అన్నీ వుంటాయందులో".

రంగు రంగు లక్కపిడతల్ని చూస్తూ "బలె బలె" అంటూ చప్పట్లు కొట్టింది మున్నీ.

"నీకు నచ్చాయా మున్నీ?" అంటూ మున్నీ బుగ్గల్ని ముద్దాడింది శమంత.

"చాలా నచ్చాయి నాన్నమ్మా!" అంటూ సంబరపడింది మున్నీ.

దీప ముఖంలో రంగులు మారాయి. అత్తగారొచ్చి పిల్లని తప్పుదారి పట్టిస్తున్న అనుభూతి కలగసాగింది. "చూడండత్తయ్యా, ఈ కాలంలో ఇవన్నీ ఎవరికి కావాలి? లక్కపిడతలతో ఆడుకునే తీరిక వారికెక్కడుంది? అయినా మున్నీకి స్కూల్, ప్రైవేటు, డ్యాన్స్ పీటీతోటే సరిపోతుంది! ఆ షెడ్ మీద పడెయ్యండి, ఎప్పుడో చూడొచ్చు! అంది దీప లోపలికి నడుస్తూ.

శమంత మనస్సు చివుక్కుమంది.

పొంగుతున్న పాలమీద నీళ్ళు చిలకరించి నట్లయింది.

"మున్నీ నాన్నమ్మ ఇక్కడ చాలా రోజులుంటారు! నువ్వు పోయి చదువుకో! తరువాత కబుర్లు చెబ్దువుగాని!".

మనవరాల్ని ఒడిలోంచి దించి తను తెచ్చిన జంతికలు, సున్నుండలు, అరిసెలు కోడలికి అందించి బాత్ రూమ్‌లోకి నడిచింది. క్షణాలలోనే మనస్సుని మెలితిప్పే బాధ. ఆత్మీయతలు, అనుబంధాలు, అన్నీ దూరమవుతున్నాయా? ఇది కాలం తెచ్చిన మార్పా? మనుషుల అంతరంగాలలో మార్పా? ఎటూ తేల్చుకోలేని నిస్సహాయత.



## బ్రతుకు వేదం

**ఈ బొందికేల సుఖశాంతులు**
**రాబందు పాలు చెందు తుదిని**
**కొమంధకారగర్వోన్నతిని**
**మధాంధకార సర్వోన్నతిని**
**సదాకోరు దగా కోరు**
**వినదేలా మనసు పోరు!**
**స్త్రీ వాంఛకు, సిరివాంఛకు**
**పదవేచ్చకు నిచ్చగించు**
**మోసపు సవారిపైన**
**మొనగాడినేనంటూ**
**మీసము సవరించుకొనుచు సాగు**
**అదినాకె, ఇదినాకె అన్నీ నాకేనంటూ**
**దప్పికతో పరుగు తీసి**
**దగ్ధ మౌనుక్షణములోనె**
**క్షణ భంగుర జీవితమిది**
**సుందరమగు సత్యనురసి**
**చందనమగు కీర్తి బడసి**
**నందనవన జీవమరసి**
**ఎందరికో ఇల స్ఫూర్తి నొసగి**
**పొందాలి మనిషి సార్థకత**

\- గాయత్రి

ఇక్కడికి రావడానికి ఎంతో సంబరపడింది! "నువ్వెళ్ళు నీకే తెలుస్తుంది! నేనీ ఊరు విడిచిరాలేను! ఆ ఇరుకు బ్రతుకులు నాకు ఇష్టం వుండవు!" అన్నాడు భర్త సోమేశం.

"నిజమే ఇవి ఇరుకు బ్రతుకులే!" ఇప్పటి తరం వాళ్ళు పరిస్థితులకు బానిసలు! ఇందులో చెడ్డని ఎంచలేం!"

స్నానం చేసివచ్చి కోడలు పెట్టిన భోజనం ఆరగించింది. వేడి వేడి పుల్కాలు, దాల్, కొంచెం అన్నం. అదే అక్కడి వాళ్ల భోజనం. వాళ్ళు రాత్రి అన్నమే తినరు. తనకోసం అన్నం వండింది కోడలు.

"డాడీ నేను నాన్నమ్మ దగ్గర పడుకుంటాను!" మెల్లిగా గునిసింది మున్నీ.

"అలాగే పడుకో!" అన్నాడు వర్ధన్. "వేగం నిద్ర లేవాలి! నాన్నమ్మే కదాని లేటుగా లేస్తే ఒప్పుకోను!" అంది దీప ఖరాఖండీగా.

నవ్వుకుంది శమంత. దీప చెడ్డపిల్ల కాదు! క్రమశిక్షణ పాటించే మనిషి. బిడ్డని బాగా తీర్చిదిద్దాలనే ఆకాంక్ష గలది.

తనకోసం కేటాయించిన గదిలోకెళ్ళి మంచం మీద నడుం వాల్చింది. మున్నీ పక్కన పడుకుని ప్రశ్నలు గుప్పిస్తోంది. "నాన్నమ్మా ఆ ఊరు ఎలా వుంటుంది? తాతయ్య ఏం చేస్తుంటారు?" ఇంకా... ఇంకా... ఎన్నో!

"ఊరు చాలా బావుంటుంది. తాతయ్య పొలం పని చేస్తుంటారు! మనది చిన్న డాబా ఇల్లు! ఊళ్లో నీలాంటి చిన్న పిల్లలు ఎందరో వున్నారు! ఈ సారి నువ్వొచ్చినప్పుడు చక్కగా ఆడుకోవచ్చు!"

"నేనక్కడికి ఎప్పుడూ రాలేదు! నన్ను నీతో తీసుకెళ్ళవు నాన్నమ్మా!"


"నువ్వు నెలల పిల్లగా వున్నప్పుడు ఒక్కసారి మీ అమ్మానాన్నా నిన్ను తీసుకు వచ్చి చూపించారు మాకు! మరి నిన్ను చూడలేదు మేము! రెండేళ్ళ క్రితం మీనాన్న ఒక్కడే వచ్చి మమ్మల్ని చూసి వెళ్ళాడు!

మళ్ళీ ఇన్నేళ్లకి నిన్ను చూసే భాగ్యం కలిగింది!"

గాఢంగా నిట్టూర్చింది శమంత.

తరువాత మనుమరాలికి అన్నీ చెప్పింది శమంత. పల్లెటూళ్లలో సంక్రాంతి సంబరాలు, ముగ్గులూ, గొబ్బెమ్మలూ, గంగిరెడ్లు, హరిదాసులు, ఎడ్లపందాలు, భోగిపళ్ళు ఒకటేమిటి... ఎన్నో... ఎన్నో.

అన్నీ ఆసక్తిగా వింటోంది మున్నీ. అదంతా ఓ అందమైన ప్రపంచంగా ఊహించుకో సాగింది.



# శంకర్‌దాదాలో అంజలా జవేరి!

చిరంజీవి 'శంకర్‌దాదా'లో అంజలా జవేరి కూడా నటిస్తోంది. హీరోయిన్‌గా కాక పోయినా, ఓ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నట్లు ఆ సినిమా వర్గాలు చెబుతున్నాయి. అప్పుడెప్పుడో తెలుగు తెరమీద కనిపించి, తెరమరుగైపోయిన ఈ ముంబాయి భామ, ఆప్తుడు సినిమాతో మళ్ళీ టాలీవుడ్ అవకాశాలు దక్కించుకుంటోంది. మరి ఇన్నాళ్ళూ ఏమై పోయావు భామా అంటే "జరిగిందేదో జరిగిపోయింది కానీ, దేనికైనా టైం రావాలి. మళ్ళీ ఇప్పుడు తెలుగులో అవకాశాలొస్తున్నాయిగా. ఇక కనిపిస్తానులెండి" అంటూ తెలివిగా చెప్పింది. ఇదిలా ఉంటే శంకర్‌దాదాలో పవన్‌కల్యాణ్ కూడా కనిపిస్తుండడం మరో విశేషం. అన్నిటి కన్నా, చిరంజీవి ఓ పాట తనే స్వయంగా పాడడం మరో విశేషం.

"నాన్నమ్మా నువ్వు ఇదివరకెప్పుడైనా ఈ కోల్‌కతా చూశావా?"

ఉన్నట్టుండి మనుమరాలి నోటినుండి వెలువడ్డ ఆ ప్రశ్నకి "ఆ, ఊ... చాలా ఏళ్ళ క్రితం వచ్చాను ఈ కలకత్తా నగరానికి! అప్పటికీ ఇప్పటికీ చాలా మారిపోయింది ఈ పట్నం!"

అలా మాట్లాడుతూ నిద్రలోకి జారిపోయింది మున్నీ.

మనుమరాల్ని కొంచెం జరిపి తను సర్దుకు పడుకుంది. ఆ రాత్రి ఎంతకీ నిద్రపట్టలేదు శమంతకి. కొత్త ప్రదేశం కావచ్చు! "నలభై సంవత్సరాల తరువాత వచ్చింది ఇక్కడికి. ఈ పరిసరాలు కొంత గుర్తున్నాయి. అయినా ఏనాటి సంగతి!"

హృదయం నిండుగా ఆలోచనలు. గతం, వర్తమానాల మధ్య ఊగిసలాడుతోంది మనస్సు.

అప్పుడు సీను మామయ్య ఇక్కడ ఉద్యోగం చేస్తూ వుండేవాడు. రైల్వే ఉద్యోగం కావడంచేత ఏడాదికోసారి వాళ్ళు ఆంధ్రా వచ్చేవాళ్ళు. ఓసారి తనని తీసుకెళ్ళాడు సీను మామయ్య కలకత్తా. అప్పుడు కలకత్తా అనేవారు ఈ పెద్ద సిటీని! ఇప్పుడు కోల్‌కతా అంటున్నారు.

ఇక్కడ మేడల్లో జీవించేవారు కొందరైతే, మేడల నీడల్లో బ్రతికే బడుగుజీవులు కొందరు.

ఆలోచనల మధ్య తెల్లగా తెల్లారింది. ఎవరివో మాటలు వినబడుతున్నాయి. "దీపా బేటీ మీ ఇంటికి ఎవరో వచ్చినట్టున్నారు?"

"అవును అంకుల్, మా అత్తయ్యగారు వచ్చారు ఆంధ్రానించి. ఇక్కడ కొన్నాళ్ళు వుండి వెళ్తారు!" అని సమాధానం చెప్తోంది దీప.

"ఎవరో పక్క పోర్షన్ వాళ్ళయి వుంటారు!" అనుకుంటూ నిద్రలేచి ఇవతలి కొచ్చింది శమంత.

"ఇదిగో అత్తయ్యగారూ ఇలా రండి! ఈయన శుభాశీష్ అంకుల్. మన పక్క పోర్షన్‌లో వుంటున్నారు!" అంటూ పరిచయం చేసింది.

"నమస్తే!" అంటూ చేతులు జోడించి, అతని ముఖంలోకి చూసిన శమంత ఒక్కసారి త్రుళ్ళిపడింది. అతన్ని ఎప్పుడో, ఎక్కడో చూసిన గుర్తు. ఎప్పుడు? ఎక్కడ? మనసంతా గందరగోళంగా తయారయ్యింది.

"మీరు ఆంధ్రానించి వచ్చారా? ఇక్కడ కొన్నాళ్ళు వుండి వెళ్ళండి. దీపా బేటీ చాలా మంచి పిల్ల!" తెలుగు, హిందీ కలగలిపి మాట్లాడుతున్నాడాయన.

"బేటీ అమూల్‌ని స్కూల్‌కి తయారు చెయ్యాలి! వస్తా!" అంటూ అతను లోపలికెళ్ళాడు.

"అమూల్ ఎవరు?" శమంత ప్రశ్నించింది.

"శుభాశీష్ అంకుల్ మనవడు! మీరు బ్రష్ చేసుకోండత్తయ్యా, కాఫీ యిస్తాను!" అంది దీప.

స్నానం కానిచ్చి బ్రేక్‌ఫాస్ట్ తీసుకుని హాల్లో సోఫాలో కూచుంది శమంత. కొడుకు, కోడలు ఆఫీసులకి, మున్నీ స్కూల్‌కి తయారవుతున్నారు.

ఇదే ఆ పల్లెటూర్లో తన ఇంట్లో ఈ సమయంలో ఎంత పని వుంటుంది. కూలీలకి చల్దులు పెట్టడం. మధ్యాహ్నానికి అన్నాలు, అంబళ్ళు, పప్పుచార్లు, కూరలు వండడం- క్షణం తీరిక వుండదు.

"మున్నీ స్కూల్‌కి వెళదామా!" అంటూ వచ్చాడు ఓ ఆరేళ్ళ బాబు.

"వాడు అమూల్!" తెల్లగా ముద్దుగా, బొద్దుగా వున్నాడు. ఇద్దరూ కలిసి స్కూల్‌కి బయలుదేరారు.

"నాన్నమ్మా వస్తాను!" అంటూ పుస్తకాల సంచీ భుజానికి తగిలించుకుంది మున్నీ.

"ఎవరూ?" ప్రశ్నించాడు అమూల్.

"మా నాన్నమ్మ! ఆంధ్రానించి వచ్చింది. నాకు బోలెడన్ని బొమ్మలు, సున్నుండలు, అరిసెలు, జంతికలు అన్నీ తెచ్చింది."

"ఇవన్నీ ఏమిటి?"

"వీటిని తింటారులే! సెలవురోజు ఆడుకుందాం! వాటిని తెస్తాను తిందాం!" ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ వెళ్ళిపోయారు.

"శుభాశీష్! పేరు ఎంత బావుంది!"

అందరూ వెళ్ళిపోయారు. "మీకు ఎప్పుడు ఆకలయితే అప్పుడు భోంచెయ్యండి అత్తయ్యా! అన్నీ టేబిల్ మీదున్నాయి!" అంటూ కోడలు వెళ్ళిపోయింది.

ఒంటరిగా ఇంట్లో మిగిలింది శమంత. ఏమీ తోచడం లేదు. దుర్భరమైన ఒంటరి తనం. ఇదే తమ ఊళ్ళో అయితే "ఏం చేస్తున్నావు పిన్నీ! అనో, అన్నయ్య పొలానికెళ్ళాడా వదినా? అనో, మీ అబ్బాయి కోడల్దగ్గర్నించి ఉత్తరాలూ, ఫోన్లూ వస్తున్నాయా? అనో... జనజీవనంలో ఓ స్పందన, ఓ ఆనందం, ఓ ఆత్మీయత, ఇవన్నీ కలగలిసిన ఐక్యత! ఆ జీవితం ఎంత హాయి! ఈ నాలుగు గోడల మధ్య ఏముంది? మళ్ళీ తను తన ఊరు వెళ్ళిపోవాలి! హాయిగా ఆ పల్లెటూరి అమాయక ప్రజల మధ్య తిరగాలి!"

"ఒక్క రోజుకే తనకి విరక్తి ఎందుకో?" చిన్నగా నవ్వుకుంది శమంత.

"మనమూ వెళ్ళక, వాళ్ళూ రాక ఇలా ఎన్నాళ్ళు? మనం కొడుకూ, కోడలితో కలిసి వుండాలా వద్దా? మనుమరాల్ని నెల గుడ్డుని చూసేము! మళ్ళీ చూసేమా?" అంటూ భర్తతో

పోట్లాడి మరీ వచ్చింది ఇంత దూరం! ఇంతలోనే ఇంత వైముఖ్యం.

రెండు రోజులు గడిచాయి.

మున్నీతో కలిసి అమూల్ కూడా ఇంటికొస్తున్నాడు. "నేను మిమ్మల్ని 'నాన్నమ్మా' అని పిలవచ్చా?" భయం భయంగా చూస్తూ అడిగాడు. వాడు తెలుగు బాగానే మాట్లాడుతున్నాడు.

వాత్సల్యం ఉప్పొంగింది శమంతలో. దేహ బంధువులు కొందరైతే, ఆత్మ బంధువులు కొందరు. "అలాగే పిలువు!" అమూల్‌ని దగ్గరగా పిలిచి వాడి తలనిమురుతూ అంది.

"మీ దగ్గర బాగా మాలిమి అయ్యేడు మా అమూల్!" అన్నాడు ఒకటి రెండు సార్లు శుభాశీష్.

ఆ మాటలు, ఆ కదలికలు, ఆ ముఖ కవళికలు ఎప్పుడో చూసిన అనుభూతి! ఏ ఆత్మీయతాభావమో మనసును తాకింది. ఏ యుగాల స్పందనో మనస్సులో అలజడి రేపింది!

"ఈ వయస్సులో ఇదేమిటి? ఈ వక్రభాష్యాలకి నిర్వచనం? జీవితం పడమటికి చేరిపోతోంది. ఏదో చిన్న జ్ఞాపక హృదయ కవాటాల్ని తట్టి లేపుతోంది.

మళ్ళీ నాలుగు గోడలు, తను జ్ఞాపకాల తెరల్ని చీల్చుకుంటూ గతంలోకి జారిపోతోంది.

సీను మామయ్య కలకత్తాలో ఉద్యోగం చేస్తున్నాడు. అతగాడికి పిల్లలు లేరు. సీను మామయ్య భార్య పేరు సర్వం. సర్వం అత్తయ్యకి తనంటే వల్లమాలిన అభిమానం. వాళ్ళతో తనని కలకత్తా తీసుకెళ్ళారు. అప్పుడు తనకి పదహారేళ్ళు.

అంత దూరం తనని పంపించడానికి ఇష్టపడలేదు అమ్మా, నాన్న. కానీ మామయ్యా, అత్తయ్య అందుకు ఒప్పుకోలేదు. "రేపు పెళ్ళయి అత్తగారింటికెళ్ళిపోతే ఆ మొగుడు ఈ పిల్లని పంపించద్దూ?" అంటూ.

ఎలాగో అత్తయ్య, మామయ్యలతో కలకత్తా చేరుకుంది. అక్కడ అంతా హిందీ, బెంగాలీ మాట్లాడుతారు. మొదట్లో తనకేమీ అర్థం కాలేదు. కాని అత్తయ్య కొంచెం, కొంచెం భాష నేర్పింది. దాంతో ఇంటికొచ్చిన వాళ్ళని పలకరించడం, కూచోమనడం, చాయ్ తాగండి! అనడం అన్నీ నేర్చుకుంది.

ఇరుగు పొరుగు వాళ్ళతో సఖ్యత ఏర్పడింది. చిన్న చిన్న షాపింగులు చెయ్యడం నేర్చుకుంది. భాష అంతగా రాకపోయినా భావాలు పసికట్టగలుగుతోంది.

ఆ రోజు తనకి బాగా గుర్తు. అత్తయ్య మామయ్య స్నేహితుడి ఇంట్లో పెళ్ళికెళ్ళారు. తననీ రమ్మన్నారు. తను రానంది. తనకి ఎన్నో జాగ్రత్తలు చెప్పి వెళ్ళిపోయారు. ఒంటరిగా ఆ ఇంట్లో మిగిలిపోయింది.

రాత్రి అవుతున్న కొద్దీ ఏదో బెరుకులాంటిది బయలుదేరింది. ఏదో పుస్తకం చదువుతూ పడుకుంది. ఆ పుస్తకం ఆసక్తికరంగా వుంది. టైమ్ తెలియడం లేదు.

ఇంతలో వీధిలో ఏదో అలజడి. చోర్ చోర్... అంటూ అరుస్తూ పరుగులు తీస్తున్నారు. మెల్లగా వీధి తలుపు తెరిచింది. కనురెప్పపాటులో ఓ అద్భుతం జరిగింది. ఓ ఆగంతకుడు లోపలికి వచ్చి తలుపులు బిగించాడు. భయంతో బిగుసుకుపోయింది తను. గోడకి బల్లిలా అంటుకుపోయింది.

అతను ఎదురుగా నిలుచున్నాడు. అతని వయస్సు ఇరవైలోపే వుండొచ్చు. "స్పురద్రూపే!"

బైట ఎవరో తలుపులు బాదుతున్నారు. బేటీ తలుపు తియ్యి. చోర్... చోర్!

అతని వైపు చూసింది. రెండు చేతులూ జోడించి నమస్కరించాడు. తనకి రక్షణ


## కొత్త కోణంలో పరిశోధన సాగిస్తున్న స్టీఫెన్ హాకింగ్



1942 లో ఇంగ్లండ్‌లో పుట్టిన ఈ భౌతిక శాస్త్రవేత్తను ఈ కాలపు అయిన్‌స్టీన్‌గా పిలుస్తారు. కేమ్‌బ్రిడ్జ్‌లో అయిన్‌స్టిన్ ఫార్ములా మీద చాలా రిసెర్చ్ చేసి డాక్టరేట్ పొంది, 32 సంవత్సరాల చిన్నవయసులోనే ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీకి ఎన్నికయి ఎంతో ఘనత సంపాదించారు. మన సృష్టి ఏవిధంగా ఆరంభమయింది? అన్న సమస్య మీద ఈయన పరిశోధన చేశారు. ఆయన 1988 లో రాసిన పుస్తకము ' ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' ప్రపంచ ఖ్యాతి పొందింది. శాస్త్రవేత్తలనందరినీ వేధిస్తున్న నల్లగుంటల మీద (బ్లాక్ హోల్స్) ఆయన దృష్టి మళ్ళింది. ఆయన కనుగొన్నదేమంటే విశ్వాంతరాళంలో రాలి పడిపోయిన తారలు తమలో దాచుకున్న పరమాణు శక్తిని, ఆకర్షణ శక్తిని కోల్పోయి ఈ నల్లగుంటలలోకి దూరి మాయమయిపోతాయి. అక్కడ కాంతిగానీ అంతరిక్షంలో వున్న గ్రావిటీశక్తి గానీ ఏవీ పనిచెయ్యవు. స్టిఫెన్ చేసిన పరిశోధనలలో తేలిందేమంటే ఈ నల్లగుంటలు క్రమంగా ఆవిరిగా అయి శక్తిని విడుదల చేస్తూ తమ బరువును కోల్పోతాయి. ఇలా పడిపోయి లోపల చిక్కుకున్న తారలు ఫొటాన్స్, న్యూట్రియాన్స్‌ని అతి తక్కువ మోతాదులో కణాల లాగా విడుదల చేస్తాయి. కానీ ఈ కణాలు నల్లగుంటల లోపల దాచివున్న రహస్యాలను తెలియచేయలేవు. అందుచేత ఒకసారి నల్లగుంట కరిగిపోగానే అందులో దాగివున్న సమాచారమంతా దానితోనే అంతర్థానమవుతుంది. ఇందువల్ల శాస్త్రవేత్తలు మన సృష్టికి ఆది ఏమిటి, భవిష్యత్తు ఏమిటీ అన్న విషయాలు స్పష్టంగా తెలుసుకోలేకుండా పోతున్నారు. ఇప్పుడు స్టిఫెన్ అంటున్నాడు తను 30 సంవత్సరాలుగా నల్లగుంటల గురించి నమ్ముతూ వచ్చిన ఈ సిద్ధాంతంలో మార్పు వచ్చిందని, అవి పంపే కణాల ద్వారా వాటి రహస్యాలు తెలుసుకోవడం సాధ్యపడుతుందని జూలై నెల 21 న ఐర్లండ్‌లో జరిగిన "అంతర్జాతీయ రెలిటివిటీ, గ్రావిటేషనల్" మహాసభలో ఈ మార్పు గురించి విశదంగా చెప్పారు స్టీఫెన్ హాకింగ్. ఇదేగనక నిజమైతే మనమంతా మన ప్రపంచం మొదలు, దాని భవిష్యత్తు తెలుసుకోగలుగుతాము.

ప్రపంచ ఖ్యాతిగాంచిన స్టీఫెన్ హాకింగ్ యుక్తవయసులోనే మాట్లాడే శక్తి అవయవాలు కదిలే శక్తిని కోల్పోయారు. లు గెహరింగ్ అనే చాలా అరుదైన వ్యాధి సోకడంతో ఈ శక్తులు పోయాయి. కానీ ఆయన పనులకీ, ఆలోచనలకీ ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకుంటున్నారు. కదలికకి ఆటోమాటిక్ చక్రాల కుర్చీ ఉపయోగిస్తే, మాటకి కంప్యూటర్ ద్వారా పలికే వాయిస్ సింథసైజర్ ఉపయోగిస్తారు.

– వి.కె. మోహన్




**గుం**టూరు జిల్లా తెనాలిలోని మాంటిస్సోరి పబ్లిక్ స్కూల్ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సభలో **'విద్యార్థులు – విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు'** అనే అంశంపై ప్రసంగిస్తున్న జాతీయ బహుమతుల గ్రహీత, కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సి.వి. సర్వేశ్వర శర్మ. ప్రక్కనే స్కూల్ కరస్పాండెంట్ జోస్ సెబాస్టియన్.

కల్పించమన్నట్లున్నాయి అతని చూపులు.

జాలిలాంటిది కలిగింది తనలో.

బాత్‌రూమ్ తలుపులు తీసి తనకి తోవ చూపించింది. అతను అందులోకెళ్ళి తలుపులు మూసుకున్నాడు.

వీధి తలుపు తెరిచింది. వాళ్ళు లోపలి కొచ్చారు. "దొంగ ఇటువైపొచ్చాడా?" హిందీలోనే ప్రశ్నించారు.

లేదన్నట్లు తల ఊపింది.

వాళ్ళు వెళ్ళిపోయారు. తేలికగా ఊపిరి పీల్చుకుంది తను. మెల్లగా బాత్‌రూమ్ తలుపులు తీసింది.

అతను ఇవతలకొచ్చాడు. సిగ్గుతో తల వంచుకున్నాడు. మీ...రు... మీ...రు? నసిగింది.

"నేను దొంగని కాను!" అన్నాడు హిందీలో.

జాలిలాంటిది కలిగింది. అయినా తెలియని భయం. అతని ముఖంలో ఆకలి నకనకలు కనిపిస్తున్నాయి.

మౌనంగా రెండు రొట్టెలు, కొంచెం కూర పెట్టి ప్లేటందించింది. అపురాపురుమని తిన్నాడు అతను.

వేడి వేడి చాయ్ యిచ్చింది.

ఒక అపరిచిత యువకుడు, తను ఒంటరిగా ఒకే గదిలో. రాత్రివేళ! "భగవాన్ ఏం జరుగుతుందో? ఎవరికైనా తెలిస్తే ఏమనుకుంటారో? అత్తయ్యకి మామయ్యకి తనేం సమాధానం చెప్తుంది?"

తెల్లవార్లూ అలా జాగారం చేస్తూ అతను, అతని ఎదురుగా తను. ఇలాంటి సంకట పరిస్థితి ఎవరికీ రాకూడదు!

ఇంకా బాగా చీకటి వుండగా అతను బయటికెళ్ళడానికి ఉద్యుక్తుడయ్యాడు.

"ఎవరైనా చూస్తారేమో!" మనస్సులో చిన్న భయం!

అతను తన వైపు కృతజ్ఞతగా చూశాడు. దగ్గరగా వచ్చి చెయ్యి అందుకుని ముద్దు పెట్టుకు వదిలాడు.

"అంతే! తలుపులు తెరుచుకుని చీకట్లో కలిసిపోయాడతను. తనలో ఆ జ్ఞాపకం మిగిలిపోయింది అంతర్లీనంగా.

కాలం కరిగిపోయింది. మళ్ళీ ఇన్నేళ్ళకి ఇలా... సందేహం లేదు! అతనే ఇతను! అతను తనని గుర్తుపట్టినట్టు లేదు.

ఆ రోజు అందరూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు. అప్పుడు అంది కోడలు దీప. "చూడండి అత్తయ్యా, శుభాశీష్ అంకుల్ దీనగాథ!"

"దీనగాథా? అంటే?"

"భార్య పోయింది. ఉన్న ఒక్క కొడుకు కోడలు యాక్సిడెంట్‌లో పోయారు. ఈ చిన్ని మనవణ్ణి మిగిల్చి. తాతయ్య అమూల్‌ని ఎంతో ప్రేమగా పెంచుతున్నాడు. కాని విధి ఇక్కడా వక్రించింది."

"ఏం జరిగింది?"

"ఏం జరగలేదు! శుభాశీష్ అంకుల్‌కి కేన్సర్! మరొక ఆరు నెలలకంటే ఎక్కువ బ్రతకడు! అతని తరువాత అమూల్ గతి ఏమిటన్నదే అతని బెంగంతా".

"అయ్యో!" తరువాత ఆ టాపిక్ ఆగింది. రోజులు దొర్లుతున్నాయి. అప్పుడే శమంత కోల్‌కతా వచ్చి మూడు నెలలయ్యింది. ఇంటి వైపు దృష్టి మళ్లింది. ఆరోజు ఆమె ఒక్కర్తే వుంది ఇంట్లో. ఏమీ తోచలేదు. పక్క పోర్షన్ వైపు నడిచింది. శుభాశీష్ మంచం మీద పడుకుని పైకప్పు కేసి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

"శమంతగారా! రండి!" లేచి కూర్చున్నాడు.

ఏ ఉపోద్ఘాతం లేకుండా అంది శమంత. "మీరు అమూల్ గురించి బెంగ పెట్టుకోకండి. మేమంతా లేమూ?" అని.

ఆశ్చర్యంగా చూశాడు అతను.

"మరి కొద్ది రోజులలో నేను వెళ్ళిపోతున్నాను!"

"ఐతే అమూల్ గురించి ఎందుకలా అంది?" అది ఓదార్పు మాట! తన గురించి దీప చెప్పి వుంటుంది!

తరువాత ఒకటి రెండు మాటలాడి తన ఇంట్లోకి నడిచింది శమంత. "సందేహం లేదు! అతను ఇతనే! తను పోల్చింది. కాని అతను పోల్చలేదు తనని. చెరగని జ్ఞాపకం తన ఎదలో. అతనిలో అప్పుడే తుడుచుకుపోయుంటుంది అది."

విధి ఆడే వింత నాటకంలో పావులు మాత్రమే తాము.

"నేనింక ఇక్కడ వుండలేను! ఇంక ఇంటికి వెళ్తాను! మీ నాన్నగారు అక్కడ ఒంటరిగా అవస్థలు పడుతున్నారు!" అంది శమంత.

"సరే!" అన్నారు వాళ్ళు.

"ఒక్కమాట! నాతో అమూల్‌ని తీసుకు వెళ్తున్నాను! ఈ వయస్సులో మాకూ ఉబుసుపోవడం లేదు!" అంది.

కొడుకు కోడలు తెల్లబోయి చూశారు. అమూల్‌తో సహా బయలుదేరింది. శుభాశీష్ కూడా వచ్చాడు స్టేషన్‌కి.

ఆయన కన్నుల నిండుగా నీరు నిండుకుంది. శమంత చేతిని అందుకుని ముద్దు పెట్టుకుంటూ అన్నాడు. "అప్పుడు నాకు ఆశ్రయమిచ్చి రక్షించారు! ఇప్పుడు నా మనవణ్ణి కాపాడండి, ప్లీజ్! నాటి జ్ఞాపకం నా అంతరంగంలో మిగిలేవుంది!"

శమంత కళ్ళు వర్షించాయి. నాటి జ్ఞాపకాన్ని పదిలంగా పట్టుకుని తిరిగి వెళ్తోంది తను. ట్రైన్ పెద్ద కూతతో బయలుదేరింది.

శుభాశీష్ కనుమరుగయ్యే వరకూ చెయ్యి ఊపుతూనేవుంది శమంత.

★